# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.21.09.2018.**

## <u>సైబర్ క్రైమ్ నేరంలో ఒక విదేశీ నిందితుడితో కలిపి ముగ్గురికి శిక్ష ఖరారు</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని మాచవరం పోలీస్‌స్టేషన్‌లో నమోదైన **<u>క్రైం నెం.683/2017 సెక్షన్ 420 ఐ.పి.సి. 66 ఆఫ్ ఐ.టి యాక్ట్ కేసులో నిందితులిద్దరు ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన మహమద్ తోహిద్ అలియాస్ తోసిద్ ఖాన్ అలియాస్ రషీద్(ఎ-2) మరియు జియాఉల్ హుస్సేన్(ఎ-3), నైజీరియాకు చెందిన అడిగున్ బాబాతుండె కమల్ అలియాస్ అడిగున్ స్మిత్ బాబా తుండే అలియాస్ కమల్ అలియాస్ స్మిత్(ఎ-1)</u>**లపై ది.20.09.2018న 1వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నిందితులకు ఒక్కొక్కరికి 9 నెలలు సాధారణ జైలు శిక్ష లేదా రూ.60,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి మాచవరం పోలీస్‌స్టేషలో బాధితుడు ది.18.12.2017న పై నిందితులు ఈమెయిల్ ద్వారా పరిచయం చేసుకుని, ఆడిట్‌లో కొంత నగదును కట్టాలని ఫిర్యాదికి ఈమెయిల్ ద్వారా తెలిపి, అకౌంట్ సెటిల్ చేస్తామని నమ్మించి వారికి సంబందించిన బ్యాంక్ ఖాతా నెంబర్‌ను ఈమెయిల్ పెట్టడం జరిగింది, నిందితులు వెంటనే అన్‌లైన్ ద్వారా ఫిర్యాది ఖాతా నుండి రూ.4,50,000/-లను తస్కరించడం జరిగింది.

బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాచవరం పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఉమామహేశ్వర రావు కేసు నమోదు చేయగా, ఎస్.ఐ.జానకిరామయ్య పైన తెలిపిన 1, 2 నిందితులను ది.27.12.2017న మరియు నైజీరియాకు చెందిన నిందితుడ్ని ది.09.04.2018 అరెస్ట్ చేయగా, ఇన్‌స్పెక్టర్ శ్రీమతి సాహేరా ది.07.07.2018న చార్జిషీటును దాఖలు చేయడం జరిగింది.

పైన పేర్కొన్న కేసును దర్యాప్తు చేయు సమయంలో నిందితుడు నకిలీ వీసాతో ఇండియాలో నివసిస్తున్నట్లు వెల్లడి కావడంతో నైజీరియాకు చెందిన అడిగున్ బాబాతుండె కమల్ అలియాస్ స్మిత్(39)పై **<u>మాచవరం పోలీస్‌స్టేషన్‌లో క్రైం నెం.295/2018 సెక్షన్ 14, 14(బి) ఆఫ్ ది ఫారెనర్స్ యాక్ట్ 1946గా</u>** అప్పటి ఎస్ఐ శ్రీ హనీష్ మరో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసులో కూడా నేరం రుజువు కావడంతో 1వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీ పి.బాల వెంకట కోటేశ్వర రావు గారు ది.20.9.18న నిందితుడికి నాలుగు నెలలు జైలు శిక్ష మరియు రూ.25,000/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వగా, సదరు నిందితుడిని ఆర్డర్ 14 ఆఫ్ ది ఫారెనర్స్ ఆర్డర్ 1948, ప్రకారం తనకు తాను ఖర్చు పెట్టుకుని గాని లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఖర్చులతో గాని నైజీరియా ఎంబసీకి అప్పగించి తిరిగి నైజీరియా పంపవలసిందిగా తీర్పునివ్వటం జరిగింది.

**ఈ రకమైన సైబర్ నేరాలు రోజు రోజుకూ పెరగడం దృష్యా ఈ కేసులో ముగ్గురు ముద్దాయిలకీ శిక్ష పడటం ఒక శుభ పరిణామం బహుశా సైబర్ నేరంలో నైజీరియాకు చెందిన ఒక విదేశీయుడికి శిక్ష పడటం కూడా మన రాష్ట్రంలో ప్రప్రధమంకావచ్చు.**

**ఈ కేసులో నేరస్థులను పట్టుకోవడంలో ప్రధాన పాత్ర పోషించిన** ఇన్‌స్పెక్టర్స్ శ్రీ ఉమామహేశ్వర రావు, శ్రీ జి.వి.వి.సత్యన్నారాయణ, శ్రీ శ్రీనివాస్ మరియు ఎస్.ఐలు శ్రీ జానకిరామయ్య మరియు తక్షణమే విచారణ పూర్తి చేసి చార్జిషీటు దాకలు చేసిన ఇన్‌స్పెక్టర్ శ్రీమతి సహేరా, ఎస్.ఐ హనీష్ మరియు ఈ కేసులను వాదించిన ఏ.పి.పి వంశీధర్ గార్లను విజయవాడ పోలీస్ కమీషనర్ గారు అభినందనలు తెలియజేయడం జరిగింది.

-- xx --